నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | జనవరి 20, 2024 | www.navatelangana.com

మద్యం మత్తులో వాహనాలు నడిపి

కుటుంబాలకు దూరం కావొద్దు

- ఎస్సై సుధాకర్

నవతెలంగాణ-రామారెడ్డి

మద్యం సేవించి, మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై, కుటుంబాలకు దూరం కావద్దని ఎస్సై సుధాకర్ వాహనదారులకు సూచించారు. మండల కేంద్రంలోని గంగమ్మ వాగు వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. రోడ్డు భద్రత నియమాలు పాటించని 50 మంది వాహనదారులపై, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు భద్రతా నియమాలు ప్రతి వాహనాదారుడు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, పోలీస్ సిబ్బంది లక్ష్మీకాంత్, పవన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

గాజుల్‌పేట్‌లో భారీ చోరీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని గాజుల్ పేటలో భారీ చోరీ జరిగింది. తాళం వేసిన ఇంట్లో చొరబడిన దొంగలు పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు అపహరించుకెళ్లారు. ఈ ఘటనపై రెండో టౌన్ పోలీసులు విచారణ జరుపుతున్నట్టు అని తెలిసింది. స్థానికంగా నివాసముండే వాసు గౌడ్ కొద్ది రోజుల కిందట ఇంటికి తాళం వేసి వెళ్లాడు. శుక్రవారం తిరిగి ఇంటికి వచ్చి చూడగా దొంగతనం ఘటన వెలుగులోకి వచ్చింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు అనంతరం బీరువాలో దాచి ఉంచిన 15 తులాల బంగారు ఆభరణాలు, వెండితో పాటు రూ.2 లక్షలు అపహరించుకెళ్ళారు. ఇంఛార్జి ఏసిపి విజయసారథి, నగర సీఐ నరహరి, ఎస్సై అశోక్ చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. బాయతుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మంత్రికి విన్నవిస్తున్న నాయకులు

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

- స్వాధీనం చేసుకోవాలి : మంత్రికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల వినతి

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని వాటిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో శుక్రవారం రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములను కొందరు స్వాధీన పరచుకొని ఉన్నారని, ఆ భూములను గుర్తించి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలన్నారు.

అదే విధంగా జిల్లాలోని భిక్కనూర్ మండలంలోన జంగంపల్లిలో పేదల గుడిసెల సమస్యలను వివరించినట్టు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం కేటాయించిన స్థలంలో పేదలు నివాసం ఉంటున్నారని, వారికి విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. అనుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డి 15 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తానని మరోసారి తనను కలవాలని సూచించినట్టు తెలిపారు. కాంగ్రెస్ హాయంలో షబ్బీర్ అలీ మంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చిన ఈ స్థలాలను పేదలకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు మంత్రి తెలిపినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో కొంగ సత్యనారాయణ, మాడుగుల ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆడపిల్లలను రక్షించడం అందరి బాధ్యత

సంతకాల సేకరణలో కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి



సంతకం చేస్తున్న కలెక్టర్

ఆడపిల్లలను సంరక్షించుట ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత భవనంలో శుక్రవారం నిర్వహించారు. దీంట్లో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సంతకల సేకరణ చేపట్టారు. కలెక్టర్ సంతకం చేసి మాట్లాడారు. జిల్లా సంక్షేమ అధికారి భావయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలను గురించి వివరిస్తూ విధ్యార్థినులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు ఉంటాయని, వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామని ఎతలపిఆరు. ఈ నెల 24వ తేదీనా జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు.

అప్పు చేసి అభివృద్ధి

ఒక వైపు ప్రభుత్వం మారింది. మరో వైపు పదవీ కాలం పూర్తవుతుంది. దీంతో తాము అప్పులు తీసుకొచ్చి చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు మంజూరు అవుతాయా..? లేదా..? అని సర్పంచ్‌లు మదనపడుతున్నారు. జీపీల్లో నిధులు లేక.. లక్షల్లో అప్పులు తీసుకొచ్చి పనులు చేపడితే.. బిల్లులు సకాలంలో మంజూరు కాక, తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక సతమతమవుతున్నట్టు ఆవేదన చెందుతున్నారు. కొత్త ప్రభుత్వం తమకు బిల్లులు చెల్లిస్తదో లేక.. తమ హయాంలో కాదని చేతులెత్తస్తదో అని ఆందోళన చెందుతున్నారు. తమ గోడు ఆలకించి చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు.

ఈ నెలాఖరుతో ముగియనున్న సర్పంచ్‌ల పదవీ కాలం

- బిల్లుల కోసం 8 నెలలుగా నిరీక్షణ
- అందని బిల్లులతో ఆందోళనలో గ్రామ ప్రథమపౌరులు
- అప్పులకు వడ్డీ కడుతున్నట్టు ఆవేదన



నవతెలంగాణ-లింగంపేట్

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 526 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అయితే పాలకవర్గంతో పాటు గ్రామ ప్రథమ పౌరుడు అయిన సర్పంచ్ పదవి కాలం మరో పది రోజుల్లో ముగియనుంది. దీంతో గ్రామాల్లో సర్పంచులు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించినటువంటి బిల్లులు రాకపోవడంతో సర్పంచులు గత ఎనిమిది నెలలుగా బిల్లుల కోసం కార్యాల చుట్టూ తిరుగుతున్నారు. ఒకవైపు సమయం సమీపిస్తున్నా.. మరోవైపు పార్లమెంట్ ఎన్నికలు వచ్చే అవకాశం ఉండడంతో బిల్లులు సకాలంలో అందడం కష్టంగా మారిందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎనిమిది నెలలుగా చెల్లింపులు నిల్

గ్రామ పంచాయతీలో చేపట్టిన పారిశుద్ధ్యము, మురికి కాలువలు, రోడ్ల శుభ్రత, వీధిలైట్లు, పైప్ లైన్ లీకేజీ, ట్రాక్టర్ బిల్లులు, మెయింటెనెన్స్ ఖర్చు, మురికి కాల్వల నిర్మాణం, వైకుంఠధామాలు ఏర్పాటు నర్సరీలు ట్రీ గార్డ్స్ తో అవెన్యూ ప్లాంటేషన్, విలేజ్ పార్క్‌తో పాటు తదితర పనులు గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడం అప్పులు చేసి సొంత డబ్బులు పెట్టి పనులు చేపట్టారు. అయితే గత ఎనిమిది నెలలుగా బిల్లులు చెల్లింపులు నిలిచిపోయాయి. దీంతో నెలల తరబడి అధికారుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి గ్రామ ప్రథమ పౌరులు గ్రామ అభివృద్ధి కోసం పనిచేసిన సకాలంలో బిల్లులు రాకపోవడంతో ఒకవైపు పదవి కాలం సమీపిస్తుండడం మరోవైపు ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తుండటంతో బిల్లులు ఇక రావేమోనని సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు.

లక్షల్లో బకాయిలు..

ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ జనాభా ప్రతిపాదన మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తాయి. ఆ నిధులతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపడతారు. అయితే ఎనిమిది నెలల నుంచి గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు నిలిచిపోయాయి. తదనంతరం ఎన్నికలు జరగడం, బీఆర్ఎస్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం విధితమే.

లింగంపేట మండలంలో 41 గ్రామపంచాయతీలకు గాను కోట్లల్లో బిల్లులు రావాల్సి ఉందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో స్మశాన వాటిక, వైకుంఠధామం, హరితహారం, వీధిలైట్లు మెయింటెనెన్స్ ఖర్చు ట్రీ గాడ్స్‌తో పాటు తదితర పనులకు గాను 8 లక్షల రూపాయల పైగా అప్పులు చేసి పనిచేసిన ఇప్పటి వరకు రాలేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవానిపేట గ్రామ పంచాయతీ పరిధిలో మురికి కాల్వల నిర్మాణం నాలుగు లక్షలతో పనులు చేపట్టడంతో పాటు వీధి దీపాలు మెయింటెనెన్స్ ఖర్చు సుమారు 8 లక్షల రూపాయల రావాల్సి ఉందని, తమ పదవీ కాలం పూర్తవుతుండటంతో బిల్లులు వస్తాయో రావోనని ఆందోళనకు గురవుతున్నామని, అప్పులు చేసి పనులు చేపట్టినందుకు వడ్డీలు కట్టాల్సి వస్తుందని సదరు సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అదేవిధంగా మోతే గ్రామ పంచాయతీ పరిధిలో రెండు లక్షల పైన రావాల్సి ఉంది. శెట్టిపల్లి సంగారెడ్డి ఎక్క పల్లి గ్రామపంచాయతీ పరిధిలో పలు పనులు చేపట్టిన రెండు లక్షల పైగా రావాల్సి ఉందని అన్నారు. సూరాయపల్లి ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచులకు డబ్బులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పదవి కాలం పది రోజులే

సర్పంచుల పదవీకాలం 10 రోజులు ఉండడంతో బిల్లులలో వస్తాయా లేవా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో బిల్లులో రావడంలో జాబ్ ఏం జరిగింది తిరిగి ఫిబ్రవరి నెలలో పార్లమెంట్ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉండటంతో మరోవైపు పదవి కాలం ఈ నెలాఖరు వరకు ముగిసిపోవడంతో గ్రామ అభివృద్ధి పనులు చేసిన అప్పులు తీర్చడం కష్టంగా ఉందా అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే మరో మూడు నెలలు బిల్లుల కోసం వేచి ఉండాల్సి వస్తుందని అప్పులు చేసి పనులు చేస్తే మిత్తులు కట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ వస్తే పరిస్థితి దారుణంగా మారే అవకాశాలు ఉన్నాయని తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఏ సర్పంచ్‌ను పలకరించినా తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. తమ పదవి కాలం మరో 10 రోజులు ఉండడంతో పదవి అయిపోయిన తర్వాత బిల్లులు ఇస్తారో చేతులెత్తేస్తారో అని దీనంగా ఎదురుచూస్తున్నారు.

మంత్రి దృష్టికి తీసుకెళ్లాం

నరసింహులు యాదవ్. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు

జిల్లావ్యాప్తంగా గ్రామ అభివృద్ధి కోసం సర్పంచులు విశేష కృషి చేశారు. గ్రామపంచాయతీ నిధులు సరిపోక సొంత డబ్బులతో పనులు చేశారు. సర్పంచుల బిల్లులు సకాలంలో చెల్లించాలని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లాము. అదేవిధంగా ప్రొఫెసర్ కోదండరాం దృష్టికి తీసుకెళ్లాము. సర్పంచులకు సకాలంలో బిల్లులు చెల్లించి ఆదుకోవాలి.

చేసిన పనులకు బిల్లులు చెల్లించండి

బండి రాజయ్య. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు. లింగంపేట్



గ్రామ అభివృద్ధికి కోసం సర్పంచులు అప్పులు చేసి మరి పనులు చేశారు. పూర్తయిన పనులకు బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నాము. లక్షల్లో అప్పులు తెచ్చి, ఉద్దెర తెచ్చి పనులు చేపట్టారు. సర్పంచ్‌ల గోడును ఆలకించండి.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నెల వారి మరమ్మతులో భాగంగా నేడు (శనివారం) నిజామాబాద్ నగరంలోని పలు కాలనీల్లో కరెంట్ సరఫరా నిలిచిపోనున్నట్టు అధికారులు తెలిపారు. నిజామాబాద్ పట్టణంలోని పవర్ హౌస్, తిలక్ గార్డెన్, వినాయక నగర్, బోర్గం, దుబ్బ, న్యూ కలెక్టర్ ఆఫీస్, ముబారక్ నగర్, సుభాష్ నగర్, అర్సపల్లి, మిర్చి కాంపౌండ్, న్యూ హౌసింగ్ బోర్డు, గుపన్పల్లి, ముబారక్ నగర్ విద్యుత్ ఉప కేంద్రాలలో ఉదయం 8.00 గంటల నుండి 01.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడిఈలు ఆర్ చంద్రశేఖర్, తోట రాజశేఖర్, పి.వీరేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

తెల్లకాగితం మీద రాసిస్తే

డబ్బులు ఇస్తారని బంగారం చోరీ

నవతెలంగాణ-రెంజల్

పేదవాళ్లకు అధికారులు ఆర్థిక సాయం అందజేస్తున్నారని, తెల్లకాగితం మీద రాసిస్తే మీకు డబ్బులు వస్తాయని నమ్మించి ఓ వృద్ధురాలి నుంచి బంగారం చోరీ చేశాడో దుండగుడు. ఈ ఘటన మండలంలోని నీలా గ్రామంలోని శివాజీనగర్ కాలనీలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఉదయ్‌కుమార్ వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన అంబం పోసాని ఇంటికి నల్లని బైకుపై గుర్తు తెలియని వ్యక్తి వచ్చి గరీబోళ్లకు అధికారులు డబ్బులు అందజేయనున్నట్లు చెప్పాడు. మీ ఇంట్లో తెల్ల కాగితం ఉంటే ఇవ్వండి దానిపై రాసిస్తే అధికారులు వచ్చి తమకు డబ్బులు ఇస్తారని నమ్మబలికాడు. అంబం పోసానికి కొడుకు, కోడలు పొలం పనులకు వెళ్ళగా, తన మనమరాలు అర్చనతో ఇంట్లో ఉంది. ఆయన వచ్చి మనమరాలకు తెల్ల కాగితాలు తీసుకురావాలని 50 రూపాయల నోటు ఇచ్చి పంపాడు. వృద్ధురాలి చెవులకు బంగారు కమ్మలు చూసి బంగారం ఉందని తెలిస్తే అధికారులు డబ్బులు ఇవ్వరని, వాటిని ఒక కవర్లో పెట్టి దేవుడి ఫోటో వద్ద ఉంచుతారని వృద్ధురాలును నమ్మించి బయటకు వెళ్లాడు. కానీ అక్కడికి వెళ్లి చూడగా బంగారం కనిపించలేదు. చుట్టుపక్కల వారికి సమాచా రాన్ని అందించి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వాటి విలువ సుమారు 30 వేల రూపాయల వరకు ఉంటుందని ఆమె వాపోయింది.

పెద్దగుట్టలో ఎట్టకేలకు పనులు

- నవతెలంగాణ ఎఫెక్ట్



మొరం పోసి గుంతలు పూడ్చివేత..



ట్యాంకుల వద్ద చెత్తచెదారం తొలగించి పెయింట్ పనులు

నవతెలంగాణ-వర్ని

మండలంలోని జాలాల్ పూర్ గ్రామ పరిధిలో గల పెద్దగుట్ట దర్గా ఉర్సు ఉత్సావాలకు వచ్చే సందర్శకులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై 'పైపైనే పనులు' శీర్షికతో నవతెలంగాణలో 19వ తేదీనా ప్రచురితమైన వార్తకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. దర్గా కింద సందర్శకులకు ఇబ్బంది కలగకుండా మొరం పోసి గుంతలను పుడ్చారు. రంగులు పోయిన చోట మళ్ళీ రంగులు (సున్నం) వేశారు. మురుగు కాలువలు, పిచ్చి మొక్కలను తొలగించారు. భక్తులకు పలు సౌకర్యాలను కల్పించడంలో నిమగ్నమైనారు. ఈ సందర్భంగా బడవహాడ్ దర్గా వక్ఫ్ బోర్డు డిప్యూటీ సూపరింటెండెంట్ జమాల్ మాట్లాడుతూ దర్గా ఉత్సావాలకు 16 లక్షలు మంజూరు అయ్యాయని, ఉత్సావాలకు వక్ఫ్ బోర్డు రాష్ట్ర, జిల్లా అధికారులతో పాటు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ, జడ్పీటీసి పలువురు అతిథులుగా విచ్చేస్తారని తెలిపారు.


నిబంధనలకు అనుగుణంగా

నిర్ణీత నిష్పత్తిలో నిధులు

- జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు
- బడ్జెట్ కేటాయింపులపై జడ్పీ సమావేశంలో చర్చ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

15 , 16 వ ఆర్థిక సంఘం నిధులతో పాటు కేంద్రం నుండి వివిధ గ్రాంట్ల రూపంలో సమకూరే నిధులు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందనున్న నిధులు తదితర నిధులు నిబంధనలకు అనుగుణంగా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ లు, జిల్లా పరిషత్ కు నిర్ణీత నిష్పత్తిలో నిధులు కేటాయించబడతాయని జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు తెలిపారు. 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల విషయమై శుక్రవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నిధులపై జెడ్పి సీ.ఈ.ఓ గోవింద్ సభ్యులకు వివరించారు. ఈ నిధులతో చేపట్టాల్సిన పనుల వివరాలను తెలియజేశారు.





మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

ఈ సందర్భంగా నిధుల కేటాయింపుపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, అన్ని ప్రాంతాలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని తీర్మానించారు. అంతకుముందు పలు అంశాలను సభ్యులు ప్రస్తావిస్తూ, సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. రైతులకు యూరియా ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నానో యూరియా వినియోగంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జెడ్పిటిసి సుమనారెడ్డి సూచించారు. దీనిపై జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ స్పందిస్తూ, సరిపడా యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. నానో యూరియా వాడకంపై జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

కాగా, రైతుబంధు నిధులు ఈ నెలాఖరులోగా రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని, రైతు రుణమాఫీ విధివిధానాల ఖరారు విషయమై ఉన్నతాధికారులను సంప్రదించాలని జెడ్పి చైర్మన్ విఠల్ రావు జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఎత్తిపోతల పథకాల ద్వారా చెరువులు నింపాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతులను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీ.ఈ.ఓ దుర్గాప్రసాద్ రావుకు సూచించారు. కాగా, తమతమ మండలాల్లో ఇప్పటికే ప్రారంభానికి నోచుకుని వివిధ దశల్లో కొనసాగుతున్న పనులను అర్ధాంతరంగా ఆపివేయడం జరుగుతోందని పలువురు సభ్యులు సమావేశంలో ఆవేదన వెలిబుచ్చారు. సంబంధిత పనులను నిలిపివేయకుండా, యధావిధిగా కొనసాగించేలా చూడాలని ప్రభుత్వానికి విన్నవిస్తూ మోర్తాడ్ ఎంపీపీ శ్రీనివాస్ తీర్మానం ప్రతిపాదించగా, సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీ.ఈ.ఓ సుందర వరదరాజన్, ఆయా మండలాల జెడ్పిటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు, సభ్యులు

ఇంటి నిర్మాణ సాయం నిలిచింది : మెండోరా జడ్పీటీసీ గంగాధర్

గత సంవత్సరం సెప్టెంబర్ 29న స్థలం ఉన్నవారు ఇల్లు నిర్మించుకుంటే మూడు లక్షల రూపాయలు చెల్లించేందుకు లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చారు. దీంతో అప్పటి నుంచి ఇప్పటివరకు మా మండలంలో 64 మంది ఇండ్లు నిర్మించు కుంటున్నారు. వారికి ఇప్పటివరకు ఎటువంటి బిల్లు అందలేదని సమావేశం గదిలోని నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.

దానికి జడ్పీ చైర్మన్ బదిలీస్తూ ఆన్ గోయింగ్ వర్క్స్ కి ప్రభుత్వం బిల్లులు చెల్లించాలని, బిల్లులు చెల్లించే విధంగాను, ప్రజలకు న్యాయం చేయకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అందుకు జడ్పిటిసి లందరూ మద్దతు తెలిపారు.

మూడు నాలుగు మండలాలకు ఒక్క ఎంఈవోతో ఇబ్బందులు : జడ్పీవైస్ చైర్‌పర్సన్

జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్ మాట్లాడుతూ ఎడపల్లి మండలానికి ఉన్న ఎంఈఓకు 3,4 మండలాలకు ఇన్చార్జిగా ఉండడంతో ఎడపల్లి మండలం పై శ్రద్ధ వహించడం లేదని, ఎడపల్లి మండలానికి ఒక ఎంఈఓ ను కేటాయించాలని కోరారు. డీఈఓ దుర్గా ప్రసాద్ బదులిస్తూ ఎంఈఓను కేటాయించడానికి ప్రయత్నం చేస్తామని అదే విధంగా విద్యార్థులకు మంచి మార్కులతో ఉత్తీర్ణత కావడానికి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా వీక్లీ ప్రిపరేషన్ ఎగ్జామ్స్, ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ కండక్ట్ చేయనున్నట్టు తెలిపారు.

అసంపూర్తిగా డబుల్ రోడ్డు : చందూర్ జడ్పీటీసీ అంబర్‌సింగ్

చందూర్ జడ్పిటిసి అంబర్ సింగ్ మాట్లాడుతూ నిజామాబాద్ నుండి వర్ని వెళ్లే రోడ్డులో డబల్ రోడ్డు అసంపూర్తిగా ఉందని ప్రశ్నించగా ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బదులిస్తూ మోస్రా రోడ్డు, మల్లారం రోడ్డు పూర్తి చేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో మామిడిపల్లి, సిహెచ్ కొండూరు సాంక్షన్ అయ్యాయని, ఎస్‌డీఎఫ్ వర్క్స్ మాత్రమే హెూల్డ్ లో ఉన్నాయని కొంతకాలం తర్వాత పనులు కొనసాగుతాయని అన్నారు.

20,21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు

- వినియోగించుకోవాలి : కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈ నెల 20, 21 న నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఈ దిశగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ, యువకులు తప్పనిసరి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటు ఓటరు ముసాయిదా జాబితాను పరిశీలించి ఏవైనా మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులు చేపట్టాల్సి ఉన్నట్లయితే, ఫారం 7, 8 ద్వారా సరిచేసుకునేలా చూడాలన్నారు. త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటరు జాబితాలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బూత్ లెవెల్ అధికారులకు హితవు పలికారు.

సిఓఈ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు గడువు 20వరకు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభ కళాశాలల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశ దరఖాస్తు తేదీ 15తో ముగియగా, విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఈనెల 20 తేదీ వరకు పొడిగించారని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ప్రాంతీయ సమన్వయ కర్త కె. అలివేలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష తేదీ 04 ఫిబ్రవరి ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించబ డుతుందని వివరించారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు www.tswreis.ac.in సందర్శించాలని పేర్కొన్నారు. 5వ తరగతి ప్రవేశ పరీక్షకు 20 లోపు ఎరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష 11ఫిబ్రవరి ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుందని అలివేలు తెలిపారు.

29న పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు

నవతెలంగాణ-బాల్కొండ/జక్రాన్‌పల్లి/నిజామాబాద్‌సిటీ

పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలకు ప్రభుత్వం ఆదేశాలతో మార్గదర్శకాలను విడుదల చేశారని డీఈవో దుర్గాప్రసాద్, బాల్కొండ ఎంఈఓ బట్టు రాజేశ్వర్, జక్రాన్‌పల్లి ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ నెల 20న ఎస్ఎంసి ఎన్నికల నోటిఫికేషన్ వెల్లడిస్తారని అదే రోజు విద్యార్థుల తల్లిదండ్రుల జాబితాను బడుల్లో ప్రదర్శిస్తారని తెలిపారు. 22న జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారని, 24న తుది జాబితాను ప్రకటిస్తారని పేర్కొన్నారు. ఎస్ఎంసి ఎన్నికను 29న ఉదయం 7:00 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహిస్తారని అదే రోజు మధ్యాహ్నం ఎస్ఎంసి సభ్యులు, చైర్మన్ , వైస్ చైర్మన్‌ను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒకటి నుండి 8 తరగతుల్లోని విద్యార్థుల తల్లిదండ్రులే సభ్యులుగా ఉంటారని, 50శాతం తల్లిదండ్రులు ఎన్నిక రోజున సమావేశానికి హాజరు కావాలని ఈ ఎన్నిక హెచ్ఎంలు నిర్వహిస్తారని ఎంఈఓ పేర్కొన్నారు.

మైనారిటీ రెసిడెన్షియల్‌లో అడ్మిషన్‌కు దరఖాస్తులు

- ఫిబ్రవరి 6వరకు అవకాశం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని నాగారం మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఈ.సూర్య కాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరము అడ్మిషన్ల కోసం ఈ నెల 18 నుండి ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీతోపాటు ఈ సంవత్సరం మైనారిటీ రెసిడెన్సి జూనియర్ కాలేజ్‌కి సీఓఈ ఎక్సలెంట్‌గా గుర్తించారని, అందువల్ల కళాశాలలో ఐఐటీ, జేఈఈ, నీట్, క్లాట్, లాసెట్ కోచింగ్ ఉచితంగా అందించబడునని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలలో ఇంటర్ ఐఐటీ, జేఈఈ, నీట్, క్లాట్ లాసెట్ తో పాటు ఎన్ఎస్ఎస్, ఎన్సిసీ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసీ సర్టిఫికెట్ లు విద్యార్థులకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్పోర్ట్స్‌లో డిస్ట్రిక్ట్, స్టేట్ లెవెల్స్ లలో కండక్ట్ చేసి విద్యార్థులకు స్పోర్ట్స్ అండ్ ఆర్మీ, ఎస్ఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, నేవీ వంటి అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు విద్యార్థులను పంపించే, కాంపిటీటివ్ పరీక్షలను విద్యార్థులను తయారుచేసి పంపిస్తామని తెలిపారు. మిగతా సమాచారం కోసం ఫోన్ 9849419469, 9700041017, 7075253787 కు సంప్రదించండని పేర్కొన్నారు.

బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన పలువురు



బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌తో కంఠేశ్వర్‌వాసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిజామాబాద్ జిల్లాకు చెందిన బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ఎమ్మెల్సీ నామినేషన్ వేసిన సందర్భంగా హైదరాబాదులోని పాత అసెంబ్లీ ఆవరణంలో కంఠేశ్వర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నూర్, తదితర మిత్ర బృందం భాస్కర్, సంతోష్, నూతన్ శుక్రవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఓటరు నమోదును సమర్థవంతంగా నిర్వహించండి

- తహశీల్దార్ శ్రీధర్



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీధర్

నవతెలంగాణ- బాల్కొండ

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ శ్రీధర్ పోలింగ్ బూత్ లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 20 , 21 తేదీల్లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న నూతన ఓటరు నమోదు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని పోలింగ్ బూత్ లెవల్ అధికారులను ఆదేశించారు. ఆ తేదీల్లో పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద ఉదయం 10 నుండి అందుబాటులో ఉండాలని, సమర్థవంతంగా ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు కోసం అర్హత ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఓటరు నమోదు చేసుకునేవారు ఫారం - 6, మార్పుల కోసం ఫారం - 8 ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తహశీల్దార్ శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వినోద్, ఆర్ఐ రాఘవేందర్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ , బూత్ లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు,రేపు ఓటర్ల జాబితాపై 'స్పెషల్ క్యాంపెనింగ్ డే'

నవతెలంగాణ-ముప్కాల్

బూత్ లెవల్ అధికారులతో రెండు రోజుల పాటు అనగా శనివారం, ఆదివారం ఓటర్ల జాబితాపై 'స్పెషల్ క్యాంపెనింగ్ డే' నిర్వహించడం జరుగుతుందని డిప్యూటీ తహశీల్దార్ పి.శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందుకు బూత్ లెవల్ అధికారులు తమ తమ బూత్ (పోలింగ్ స్టేషన్)లో ఉదయం 10గంటల నుండి అందుబాటులో ఉండాలని సూచించారు. జనవరి 1 2024 వరకు 18 సంవత్సరాలు నిండి ఉండి ఓటుహక్కు లేని వారు ఫారం నంబరు-6 ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డులో ఏమైనా తప్పుల సవరణ ఉంటె ఫారం నంబరు -8 ద్వారా బూత్ లెవల్ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

చెడు వ్యసనాల జోలికి వెళ్లొద్దు

- భవిషత్తు పాడు చేసుకోకూడదు : ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

విద్యార్థులు తమ భవిషత్తును దృష్టిలో పెట్టుకొని పైచదువులపైనే దృష్టి సారించాలని ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిషత్తు అనేది ఇంటర్ విద్యతోనే మొదలవుతుందని, సరైన మార్గంలో విద్యార్థులు వెళ్ళినట్లైతే వారి భవిషత్తు బాగుపడుతుందని అన్నారు. ఈదశలోనే చెడు మార్గాలు, చెడు వ్యసనాలకు అలవాటు పడితే జీవితాలు అగమ్యగోచరంగా మారుతాయని తెలిపారు. చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా సరైన మార్గంలో నడిచి శ్రద్ధతో విద్యాభ్యసము కొనసాగించి ఉన్నత చదువులు చదివితే విజయాలు వెతుక్కుంటూ వాటికవే వస్తాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అస్లాం రిజివి, కళాశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

కాజ్‌వేలను తొలగించి నూతనంగా నిర్మిస్తాం

- రహదారులను అనుసంధానిస్తాం
- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- రూ.12కోట్లతో కప్పలవాగు వంతెనకు, వాడి బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-డిచ్‌పల్లి/ధర్పల్లి/సిరికొండ

గ్రామాలు, గిరిజన తండాల నుండి మండల కేంద్రం, జిల్లా కేంద్రం వరకు రహదారులను అనుసంధానిస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చుతామని, కాజ్‌వేగా ఉన్న రహదారులను తొలగించి నూతనంగా నిర్మిస్తామని, హైలెవల్ బ్రిడ్జిలు అవసరం ఉన్న చోట తప్పకుండా బ్రిడ్జి లను నూతనంగా నిర్మించడానికి సన్నాహాలు చేస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని డిచ్ పల్లి, ఇందల్ వాయి మండలాలలో పలు హైలెవల్ బ్రిడ్జిలకు శంకుస్థాపనలు చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. డిచ్‌పల్లి మండలంలోని నడిపల్లి గ్రామ సమీపాన నిజామాబాద్-హైదరాబాద్ అర్అండ్‌బి రహదారిపై 2కోట్ల రూపాయలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంకోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిదులను మంజూరు చేసిందన్నారు. ఇందల్ వాయి మండలంలోని వెంగల్పాడ్ - తిర్మన్ పల్లి గ్రామల సరిహద్దు న ఉన్న మొరగు వాగు ఇందల్ వాయి -ధర్పల్లి ఆర్‌అండ్‌బి రహదారిపై హైలెవల్ బ్రిడ్జికి 5కోట్లు, ఎల్లారెడ్డిపల్లి - లింగాపూర్ వాగు పై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంకు 7కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. దానిలోభాగంగానే శంఖుస్థాపన కార్యక్రమం చేపట్టామన్నారు. పనులు రేపటి నుండి ప్రారంభమవు తాయని వర్షాకాలం కంటే ముందే పనులను పూర్తి చేస్తామని అన్నారు. నేడు చేసిన శంకుస్థాపనలు గత ప్రభుత్వ హయాంలోనే చేసినట్లు చెప్పుకుంటున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడే అగ్రిమెంట్లు పూర్తయినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు శాలువా కప్పి బొకేను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, మోత్కూరి నవీన్ గౌడ్, మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్, సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్యాం సన్, డాక్టర్ శాదుల్లా, సుధాకర్,చంద్ పాషా, డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి అనంద్, మోతిలాల్,ఎల్ దత్తు,ఎల్ ఐ సి గంగాధర్, జమీల్ పాషా, చింతల కిషన్, రాజేందర్ రెడ్డి, తహసిల్దార్లు వెంకట్రావు, రాజేందర్, ఎంపిడిఓ లు టివిఎస్ గోపి బాబు, రాములు నాయక్, జంగిలి లక్ష్మి, పోలపని శ్రీనివాస్, దర్మగౌడ్, వాసుబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్పల్లి:రూరల్ నియోజకవర్గంలోని ప్రజల చిరకాల సమస్య తీరనుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తొమ్మిదిన్నర కోట్లతో చేపట్టే వాడి గ్రామ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాడి వల్ల ఈగ్రామ ప్రజలతోపాటు హొన్నజీపేట్ గడ్కోల్ గ్రామాల చిరకాల స్వప్నం నెరవేరనుంది అన్నారు. బ్రిడ్జి సరిగ్గాలేక వర్షాలు కురుస్తే ఈగ్రామాల ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లలేకపోయారని తెలిపారు. ఈ పనులు శరవేగంగా ప్రారంభించి పనులు పూర్తి చేసేలా అధికారులను ఆదేశించామన్నారు. రాబోయే వర్షాకాలం నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో అవసరమున్న ప్రతి చోట బ్రిడ్జిలు నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు ఇబ్బందులు ఉండకుండా అభివృద్ధి జరుగనుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రొండ్ల బాగవ్వ, ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, నాయకులు మనోహర్ రెడ్డి, జెసీబీ శ్రీనివాస్, మిట్టపల్లి గంగారెడ్డి, పుప్పాల సుభాష్, గడీల శ్రీరాములు, హొన్నజీపేట సర్పంచ్ భగవాన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, జాన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ప్రభు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరికొండ :మండల కేంద్రం గడ్కోల్ గ్రామంలో కప్పల వాగు వంతెన 12 కోట్లతో శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా గ్రామస్తులు వర్షకాలంలో కప్పల వాగు వరద తాకిడికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ హయాంలో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వం లో గ్రామాల అభివృద్ధి, హై లెవెల్ వంతెన లతో పాటు ఆర్ అండ్ బి రోడ్లు అభివృద్ధికి నోచుకోవడం జరుగుతుందన్నారు. 10 సంవత్సరాల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో చేయని అభివృద్ధి నెల రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పూర్తి చేస్తారని తెరాస పార్టీ మాటలను ఖండించారు, ప్రజలకు 6 గ్యారంటీలు 100 శాతం అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ప్రజా పాలనలో సమగ్ర సమాచారం కూడా పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. గడ్కోల్ గ్రామాన్ని వ్యవసాయంలో అంకాపూర్ గ్రామం తర్వాత ఆదర్శ గ్రామంగా తీసుకోవాలని, ఈ గ్రామానికి అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని, నిజామాబాద్ జిల్లాలోనే గడ్కోల్ గ్రామాన్ని ఆదర్శమైన గ్రామం గా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తానని అన్నారు. రైతులకు రుణమాఫీ, గిట్టుబాటు ధర రానున్న రోజులలో కల్పిస్తామని, మాటలు చెప్పే ప్రభుత్వం కాదని అభివృద్ధి చేసి చూయిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి , కిషన్ కేత్ ముప్ప గంగారెడ్డి, మండల అధ్యక్షుడు బాకారం రవి, బాలరాజ్ నాయక్, ఎర్రన్న, వీడీసీ చైర్మన్ మామిడి రాములు, భాను చందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కామారెడ్డి సంతోష్, రామ్ చందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లి : శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



ధర్పల్లి : వాడి బ్రిడ్జి పనులకు శంకుస్థాప చేస్తున్న ఎమ్మెల్యే



సిరికొండ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పెట్టుబడులకు ప్రోత్సాహక వాతావరణం

- బ్రిటన్ పార్లమెంట్‌లోకి రేవంత్‌రెడ్డికి ఆహ్వానం
- జిల్లా వాసి, తెలంగాణ రాష్ట్ర ఓవర్ సీస్ కో కన్వీనర్ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్



సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రం స్నేహపూరిత వాతావరణంతో కూడుకున్నదని, ఇక్కడ ఎటువంటి పెట్టుబడి పెట్టడానికి ఏ విధమైన అభ్యంతరాలు ఉండవని బ్రిటన్ నుంచి వచ్చే వ్యాపారవేత్తలకు ఫార్మా రంగంలోని గానీ, ఆహార ఉత్పత్తుల పెట్టుబడులు గాని, పవర్ ఉత్పత్తి, గ్రీన్ ఎనర్జీ గాని వారికి తెలంగాణ రాష్ట్రం వారికి కావాల్సిన సెక్యూరిటీని ఏర్పాటు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రవాస తెలంగాణ పెట్టుబడుల నిమిత్తమై అధికారికంగా దావూస్ వెళ్లారు. అక్కడ 40వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చి న సందర్భంగా అదే స్ఫూర్తితో దావోస్ పర్యటనని ముగించుకొని అక్కడి నుండి లండన్ కూడా వెళ్లారు. లండన్‌లోని తేమ్స్ నదిని సందర్శించి మూసి ప్రక్షాళన కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విష యంపై అక్కడ అధికారులతో చర్చించారు. అక్కడ జిల్లా వాసి, తెలంగాణ రాష్ట్ర ఓవర్ సీస్ కో కన్వీనర్ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బ్రిటన్ ఎంపీ వీరేంద్ర శర్మతో కలిసి పార్ల మెంటులో ఎంపీలతో ఫార్మా ప్రముఖులతో ప్రొఫెసర్లతో పెట్టుబడుదారులతో తెలంగాణ రాష్ట్రం రాబోయే రోజుల్లో బ్రిటన్‌తో కలిసి ఏ విధంగా ముందుకు వెళ్లాలి బ్రిటన్ తెలంగాణతో ఉన్న సంస్కృతి సాంప్రదా యాలు సంబంధాల రిత్యా బ్రిటన్ పార్లమెంట్లో పెద్ద ఎత్తున బ్రిటన్ ఎంపీలతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అలాగే బ్రిటన్ పార్లమెంట్లో పార్లమెంట్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను ఇస్తూ యూకే తెలంగాణ స్టేట్ హైదరాబాదులో వ్యాపారాలు నిర్వహించు కోవడానికి బ్రిటన్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు మధ్య స్నేహపూర్త వాతావరణం నెలకొని ఉందని, బ్రిటన్ లోని వ్యాపారవేత్తలు, మెడికల్ , ఫార్మా ఇతర రంగాలలోని వారు తెలంగాణ రాష్ట్రము హైదరాబాదుకు వచ్చి వ్యాపారాలు నిర్వహించుకోవచ్చునని తాము వేల కోట్ల పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని దీనికోసం సింగిల్ విండోసిస్టంతో ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హోస్టుగా సుధాకర్ గౌడ్ బ్రిటన్ ఎంపీ వీరేంద్ర శర్మతో కలిసి బ్రిటన్ పార్లమెంటులోని ఎంపీలతోని కలిసి నిర్వహించారు. పెట్టుబడులు పెట్టేందుకు ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే కాలంలో తెలంగాణ, బ్రిటన్ దేశాల మధ్యన తప్పనిసరిగా స్నేహపూరిత వాతావరణ నెలకొంటుందని, రెండు దేశాల మధ్యన ఫార్మా వైద్య విద్యా రంగాలలో పెట్టుబడులు పరస్పరం బలపడతాయని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటన్ పార్లమెంట్కు సంబంధించిన ఎంపీలతోని కన్వర్షేషన్ ఏర్పాటు చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్రం ఇందూరు జిల్లాకు చెందిన రంగుల సుధాకర్ గౌడ్ ని అభినందించారు.

పాఠశాలకు సౌండ్ సిస్టమ్,ఎలక్ట్రిక్ బెల్ విరాళం

నవతెలంగాణ-ఏర్గట్ల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1967లో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థి పోతు రాజారాం పాఠశాలకు 26 వేలు విలువ చేసే ఆహుజ సౌండ్ సిస్టం, ఎలక్ట్రానిక్ బెల్‌ను విరాళంగా ఇచ్చారు. పోతు రాజారాం ముంబైలో స్థిరపడిన గానీ తన సొంత పాఠశాలపై ఉన్న అభిమానం, మక్కువతో విరాళం అందించారని ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి ఆయనను అభినం దించారు.

బిఎల్‌పి నిజామాబాద్ జిల్లా కన్వీనర్‌గా కాంబ్లె మధు



నవతెలంగాణ-కంఠేశ్వర్

బహుజన లెఫ్ట్ పార్టీ-బీఎల్‌పి నిజామాబాద్ జిల్లా కన్వీనర్‌గా కాంబ్లె మధు ఎన్నికైనట్లు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ శుక్రవారం ప్రకటించారు. ఈనెల18న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిథి గృహంలో జరిగిన జిల్లా కమిటి జనరల్ బాడి సమావేశంలో ఎన్నుకున్నట్లు చెప్పారు. జిల్లా కో-కన్వీనర్లుగా అబ్బగోని అశోక్ గౌడ్ బాల్కొండ, ఎం.డి. సయ్యద్ డిచ్‌పల్లి, బాల్ రాజ్ బోధన్, మరో 10 మంది కమిటి సభ్యులను ఎంపిక చేశారు. ఈ కమిటి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, అనంతరం పూర్తి స్థాయిలో జిల్లా కమిటి ఎన్నిక ఉంటుందని దండి వెంకట్ తెలిపారు. బీఎల్‌పీలో బిసి కులాలు ఎస్సీ , ఎస్టీ మైనారిటీ అగ్రకుల పేదలైన బహుజనులు పార్టీలో చేరి తెలంగాణలో బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఎస్ఆర్ఎస్‌పి రైతు ఉత్పత్తి దారుల సమావేశం

నవతెలంగాణ-బాల్కొండ



మాట్లాడుతున్న ఏపీడీ మధుసూదన్

మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో శుక్రవారం శ్రీరామ్ సాగర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ యొక్క బిఓడి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపిడి మధుసూదన్, డీ పీఎం మారుతి, ఏ పి ఎం ప్రసాద్ రావు, గంగాధర్, కంపెనీ సి ఈ ఓ దీప, కంపెనీ పాలకవర్గ సభ్యులు, రెండు మండలాలకు సంబంధించిన ఏపిఎంలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం పిఎంఎఫ్ఎంఈ స్కీం కు సంబంధించి నాగపూర్ గ్రామంలో ఏపిడి మధుసూదన్ పిండి గిర్నిని ప్రారంభించారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం



నివాళ్లు అర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గోల్ఫ్‌లోని సౌదీ అరేబియాలోని జెద్దలో డిచ్ పల్లి మండలంలోని దూస్గం గ్రామానికి చెందిన సురుకుట్ల ప్రవీణ్ కుమార్ (35) బతుకు దెరువు కోసం గత ఐదేళ్ల క్రితం సౌదీ అరేబియాకు ఎలక్ట్రిషన్ పని పై వెళ్ళాడు. ఈనెల 02న పనులు చేస్తుండగా స్టాండ్ విరిగి కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహం శుక్రవారం స్వగ్రామానికి చేరుకుంది. మృతదేహన్ని స్వగ్రామానికి రప్పించేందుకు సౌదీ అరేబియాలో ఎన్నారై తెలంగాణ వాసులు, ఎన్ఆర్ఐ డిచ్ పల్లి మండల కేంద్రానికి చెందిన ఫరూక్ బాయ్ ఆయన టీం తో కలిసి ప్రవీణ్ కుమార్ మృతదేహం త్వరగా గ్రామానికి పంపడం జరిగిందని గ్రామస్తులు, బంధువులు తెలిపారు.మృతునికి భార్య సమత, ఇద్దరు కూతుర్లు, భార్య సమంత ప్రస్తుతం గర్భిణీగా ఉందని వారన్నారు. కుటుంబ సభ్యుల రోదనలతో విషాద ఛాయలు అలుము కున్నాయి. మృతదేహాన్ని పంపించ డానికి కృషి చేసిన ఫరూక్ బాయ్‌కు కుటుంబ సభ్యులు, గ్రామ స్తులు ధన్యవాదాలు తెలి పారు.

నివాళులు అర్పించిన కోటపాటి...

మైగ్రెంట్స్ రైట్స్ అండ్ వెల్ఫేర్ ఫోరమ్ సభ్యులు దూస్గం గ్రామాన్ని సందర్శించి. ప్రవీణ్ కుమార్‌కు నివాళులు అర్పించారు. 02న మృతి చెందిన విషయం తెలుసుకుని సౌదీలోని భారత రాయబార కార్యాలయంలో సంప్రదించండం జరిగిందని వివరించారు. మృతదేహం హైదరాబాద్ విమానాశ్రయం కి వచ్చిన వెంటనే అక్కడినుంచి ఉచిత అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఎన్నారై చిట్టి బాబు, బీఆర్ఎస్ ఇందల్ వాయి మండల అధ్యక్షులు చిలువేరి గంగాదాస్, కుంట గంగామోహన్ రెడ్డి, సహకరించినట్లు కోటపాటి నర్సింహ నాయుడు తెలిపారు.

మాసన్‌పల్లిలో వాటరింగ్ డే

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



మండలంలోని మాసన్‌పల్లి గ్రామంలో శుక్రవారం వాటరింగ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి, కారోబార్ నరసింహులు నర్సరీలో గల మొక్కలకు నీరు పోశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఒక్కరూ శుక్రవారం మొక్కలకు నీరు పోసే కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి వెంట ఎమ్మెల్యే మదన్మోహన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)



ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్‌రావు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో లండన్‌లో జరుగుతున్న పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్‌లో మూడు రోజులపాటు పలు ఐటీ కంపెనీల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం, కార్పొరేట్ కంపెనీల మంతనాలు జరుపుతూ ఒప్పందాలు కుదిరించుకుంటున్నట్లు సమాచారం.

అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

- బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి/బోధన్

అర్హులందరికీ తమ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీ పథకాలను అందిస్తామని బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని తానాకాలన్, కుర్నాపల్లి, మంగల్‌పహాడ్, ఎడపల్లి, అంబం(వై), బ్రాహ్మణపల్లి, జైతాపూర్ గ్రామాలను ఆయన సందర్శించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బోధన్ నియోజకవర్గంలోని గ్రామాలను గత ప్రభుత్వం అభివృద్ధి విషయంలో పట్టించుకోలేదని ఆయన గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చలేదని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రావడం పట్ల ప్రజలందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం విజయవంతంగా అమలవుతుందని ఆయన గుర్తు చేశారు. అర్హులైన ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ఆయన మరో మారు గుర్తు చేశారు. రైతన్న పండిస్తున్న పంటలకు సాగునీరు అందించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. అలాగే రైతు రుణమాఫీ సైతం చేయడానికి తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు ఆహ్వానించడం పట్ల అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు.

బస్సు ప్రారంభం పట్ల ప్రయాణికుల హర్షం..

మండలంలోని మంగళ్‌పాడ్, కుర్నాపల్లి, తానాకలాన్, జానకంపేట్ మీదుగా నిజామాబాద్ వరకు బోధన్ డిపో నుంచి బస్సు సౌకర్యాన్ని ప్రయాణికులకు కల్పించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం బోధన్ నియోజకవర్గం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి బస్సును ప్రారంభించారు. బోధన్ డిపోకు చెందిన బస్సు ఎడపల్లి వయా మంగళ్‌పాడ్ మీదుగా కుర్నాపల్లి, తానాకాలన్, జానకంపేట్ నుంచి నిజామాబాద్ చేరుకుంటుందన్నారు. కొన్ని ఏళ్ల తర్వాత ఈ బస్సు సౌకర్యం కల్పించడం పట్ల గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పులి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రామ్మోహన్, తాహెర్‌బిన్ హందాన్, సర్పంచులు విజయకుమార్, అమానుల్లా షరీఫ్, రాంగోపాల్‌రెడ్డి, జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు కరటూరి సత్యనారాయణ, బంజ కామప్ప, కాంగ్రెస్ పార్టీ యువజన నియోజకవర్గ అధ్యక్షులు ఫారన్ తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి : బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



బోధన్ : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పల్లెల్లో బెల్ట్ షాపులను తొలగించండి..

మండలంలోని పలు గ్రామాలలో అత్యధికంగా బెల్ట్ షాపులు ఏర్పడ్డాయని దీనివల్ల యువతతో పాటు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎడపల్లి గ్రామస్తులతో పాటు ఇతర గ్రామస్తులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే పల్లెల్లో ఉన్న బెల్ట్ షాపులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి ఎక్సైజ్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఎడపల్లి మండలంలోని ఏయే గ్రామాలలో బెల్ట్ షాపులు ఉన్నాయో ఎక్సైజ్ అధికారులు గుర్తించి బెల్ట్ షాపులను తొలగించాలని ఆదేశించి నట్లు సమాచారం.

కాంగ్రెస్ హయాంలోనే ఆడపిల్ల పెండ్లికి ఆర్థిక సహాయం..

బోధన్ : గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేద ఆడపిల్లల పెళ్ళికి ఆర్థిక సాయం చేసే ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఆయేషా గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్ల పెళ్ళికి రూ.20,000 వరకు ఆర్థికసాయం చేయడం ప్రారంభించిందని, నేడు అది లక్ష వరకు అందిస్తున్నామని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు లేక ఈ పథకాన్ని కొనసాగించలేక చేతులు ఎత్తేసిందన్నారు. నిరుపేద ఆడబిడ్డలను ఆదుకోవాలని బోధన్ నియోజకవర్గంలో 269 మందికి రెండు కోట్ల 69 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసినట్టు వివరించారు. లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి ఆడపిల్లల చదువు కోసం కృషి చేయాలన్నారు. ప్రైవేట్ బడులకు పంపి ఆర్థిక ఇబ్బందులు పడవద్దని, ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన ఉంటుంది కనుక ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని అన్నారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలు కల్పించి ఉన్నతంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, తహసీల్దార్ గంగాధర్, ఎంపీడీవోలు గోపాలకృష్ణ, పర్వన్న, మిషన్ భగీరథ డీఈ మున్నీ, ఏఈలు అనిల్, శర్మ, ఆర్ఐ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాశంకర్, పాషా మొహినోద్దీన్, గడుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల గొంతుక నవతెలంగాణ

- క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీవో రాణి



నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో రాణి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పేద ప్రజల గొంతుక నవ తెలంగాణ అని పెద్దకొడప్‌గల్ ఎంపీడీవో రాణి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక.. పేద ప్రజలకు అవసరమైన సమాచారాన్ని చేరవేస్తూ.. వారి కష్టాలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొస్తుందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా కథనాలు రాస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేకాంత్, విట్టల్, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరల్లో వ్యత్యాసం

- వినియోగదారుల జేబుకు చిల్లు



మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్

నవతెలంగాణ-సదాశివనగర్

వ్యత్యాస ధరలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలోని భారత్ పెట్రోల్ బంక్‌లో వినియోగదారుల జేబులకు చిల్లుపడుతుంది. పద్మాజివాడి చౌరస్తా నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న జాతీయ రహదారిపై కల్వరాల్ స్టేజి సమీపంలో ఇదే పెట్రోలియం సంస్థకు చెందిన భారత్ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ లీటర్ ధర రూ.110-71 ఉండగా.. డీజిల్ లీటర్ ధర రూ.98.85గా ఉంది. కాగా పద్మాజివాడి చౌరస్తాలోని భారత్ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ లీటర్ ధర రూ.111.01 ఉండగా.. డీజిల్ ధర రూ.99.07గా ఉంది. పెట్రోల్‌పై లీటర్‌కు 30 పైసలు, డీజిల్‌పై 22 పైసలు దోపిడీ జరుగుతున్నా.. అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నట్టు వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జానపద గిరిజన కళలను పరిరక్షించాలి

నవతెలంగాణ-కామారెడ్డి



మంత్రికి పుస్తకాన్ని అందజేస్తున్న గఫూర్‌శిక్షక్

సుప్రసిద్ధ జానపద పరిశోధకులు ఆచార్య జయదేవ్ తిరుమలరావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జానపద గిరిజన సంస్కృతి కలల పరిరక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పంచాయతీరాజ్, గ్రామీణ శాఖ మంత్రి సీతక్కను తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ మర్యాదపూర్వకంగా కలిసి తన రచన ధైర్య కవచం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ.. ఆచార్య జయధీర్ తిరుమలరావు జానపద గిరిజన కలలను పరిరక్షించే క్రమంలో సమకూర్చిన వివిధ రకాల గిరిజన వాయిద్యాలు కలలకు సంబంధించిన పరికరాలను సంరక్షించే బాధ్యత సమాజంపై ఉందని అన్నారు. ఇలాంటి పరికరాలను సంరక్షించేందుకు కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం గిరిజన ఆద్య కళను కాపాడాలని డిమాండ్ చేశారు. గిరిజన కలల మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని సీతక్కను కోరారు.

డబుల్ బెడ్ రూమ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-సదాశివనగర్

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు బిల్లులు చెల్లించాలని మండలంలోని ఉమ్మడి యాచారం గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్‌లు శుక్రవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి విన్నవించారు. బిల్లులు మంజూరు చేయిస్తానని కలెక్టర్ హామీనిచ్చారని తెలిపారు.

బ్రాహ్మణపల్లిలో ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటానికి పాలాభిషేకం



ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బిస గణేష్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి వివిధ అభివృద్ధి పనుల కోసం పది కోట్లు కేటాయించగా ప్రభుత్వ పాఠశాల అవసరాల కోసం ఎమ్మెల్యే నిధులు కేటాయించడంతో గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. పాఠశాలకు నిధులు కేటాయించడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చంద్రకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జీపీ ట్రాక్టర్ నుంచి డీజిల్ చోరీ..

- పోలీస్‌స్టేషన్ ఎదురుగానే ఘటన..

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని గోపాల్‌పేట్ గ్రామపంచాయతీ పల్లె ప్రగతి ట్రాక్టర్ నుంచి గురువారం రాత్రి డీజిల్ చోరీ అయినట్లు పంచాయతీ కార్యదర్శి భూమేశ్వర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించిన పల్లె ప్రగతి ట్రాక్టర్ ప్రతిరోజు లాగే గురువారం పోలీస్‌స్టేషన్ ఎదురుగా నిలిపామని, శుక్రవారం ఉదయం ట్రాక్టర్లో నుంచి డీజిల్ చోరీ అయినట్లు ట్రాక్టర్ డ్రైవర్ గుర్తించినట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ గ్రామంలో వేరేచోట నిలిపితే డీజిల్ చోరీ కావడం వల్లనే, పోలీస్‌స్టేషన్ ఎదురుగానే నిలపడం ప్రారంభించినట్లు పంచాయతీ సెక్రటరీ భువనేశ్వర్ తెలిపారు.

ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

రక్తదానం చేయడం వల్ల మరో నిండుప్రాణాన్ని నిలబెట్టినవారవుతామని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సముదాయంలో జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో టి.ఎన్.జి.ఓ. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి రక్తదానం చేసి ఉద్యోగులలో స్ఫూర్తిని నింపారు. ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు వెంకట్‌రెడ్డితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేస్తుండడం పట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రక్తదానం చేసేందుకు కేవలం పది నిముషాలు సరిపోతుందని, రక్తదానం ద్వారా మరో మూడు ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. రక్తదానం చేయడం వల్ల బలహీనులు కారని, గుండె జబ్బులు, క్యాన్సర్, కొలెస్ట్రాల్ వంటి జబ్బులు కూడా దరిచేరవని అన్నారు. ఆపద సమయంలో రక్తం లభించక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు రక్తం ఇస్తూ, మరొకరిని ఇచ్చేలా ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి నెలా వంద యూనిట్ల రక్త సేకరణే లక్ష్యంగా ఒక్కో శాఖ ద్వారా ప్రతి నెలా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని, ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆదర్శంగా నిలవాలని, తద్వారా పేద ప్రజలకు ఆపద సమయంలో రక్తం అందించవచ్చని అన్నారు. జిల్లా ప్రజలు మానవతా దృక్పథం కలవారని, పక్క జిల్లాలకు కూడా అన్నం పెట్టడమే కాక ఆపద సమయంలో రక్తం ఇస్తున్నామని అన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ నిస్వార్థంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నదని, ప్రతి ఉద్యోగి వేయి రూపాయలతో శాశ్వత సభ్యత్వం పొందవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ రూ.25 వేలు కట్టి రెడ్‌క్రాస్ సంస్థలో ప్యాట్రన్ సభ్యునిగా సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి సాయిలు, టీజీఓ అధ్యక్షులు దేవేందర్, ట్రెజరర్ సాయిరెడ్డి, జిల్లా కార్యదర్శి దేవరాజు, సిపిఒ రాజారామ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్‌సింగ్, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, సభ్యులు, వైద్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వం తీసుకుంటున్న కలెక్టర్

గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలపై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కలెక్టరేట్ ఆవరణలో ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ప్రసంగిస్తారని అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయవలసినదిగా అదనపు ఎస్పీ నారాయణరెడ్డికి సూచించారు. ప్రజాప్రతినిధులను, అతిథులకు ఆహ్వాన పత్రికలు పంపాలని, సీటింగ్ ఏర్పాట్లు చక్కగా చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. వేదిక పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను, వేదికను పూలతో అలంకరించాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, రీఫ్రెష్మెంట్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. లైటింగ్ ఏర్పాట్లతో పాటు అగ్నిమాపక యంత్రం సిద్ధంగా ఉంచాలన్నారు. స్టాల్స్ ఏర్పాటు చేయదలచుకున్న శాఖలు ముందస్తుగా రుణాల పంపిణీకి సంబంధించి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి ఉద్యోగి తప్పక గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని అన్నారు. అత్యంత ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేయుటకు పరిమిత సంఖ్యలో పేర్లు ప్రతిపాదించాలని కోరారు. అదేవిధంగా తమశాఖలో ఉద్యోగుల క్యాడర్ స్ట్రెంత్, ఖాళీలు, శాఖ ద్వారా అమలు పరుస్తున్న కార్యక్రమాలు, ప్రగతిలో ఉన్న పనుల తాజా వివరాల నివేదికను శనివారంలోగా ముఖ్య ప్రణాళికాధికారికి అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, అదనపు ఎస్పీ నారాయణరెడ్డి, ఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దేవేందర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపాల్ వెంకట్ రాములు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని లింగంపల్లి గ్రామంలో గల మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో 2024-25 సంవత్సరం ఐదో తరగతి ప్రవేశంలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వెంకటరాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ బాలల గురుకుల పాఠశాలలో అర్హులైన విద్యార్థులు ఈనెల 18 నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మైనార్టీలు, ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు, బౌద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మైనార్టీయేతర ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ కమ్యూనిటీ నుంచి అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2024-25 సంవత్సరానికి గానూ లక్కీ డ్రా ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్టు పేర్కొన్నారు. ఐదో తరగతిలో 40 సీట్లు ఖాళీ ఉన్నాయని, ఇందులో 30 సీట్లు మైనార్టీ విద్యార్థులకు, 10 సీట్లు నాన్ మైనార్టీలకు, ఓసి ఒకటి, బీసీ 5, ఎస్సీ రెండు, ఎస్టీ రెండు సీట్లు కేటాయించినట్టు తెలిపారు. ఆరవ ఏడవ తరగతిలో మిగిలి ఉన్న కొన్ని మైనార్టీ బ్యాక్లాగ్ సీట్లను అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. వివరాలకు 9440228779, 7995057919 నెంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.

అక్షింతలు పంపిణీ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీ రామ పూజిత అక్షింతలను ముందుగా వీధుల గుండా భారీగా మహిళలు మంగళహారతుల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలోని ఆలయంలో పూజలు చేసిన అనంతరం ప్రతి గడపకు తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, హనుమాన్ సేవా సమితి, మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నిజాంషుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

- ప్రజావాణిలో కార్మికులవినతి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని నిజాంషుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం తక్షమే పునరుద్ధరించి కార్మికులను, రైతులను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం ఫ్యాక్టరీ కార్మికులు హైదరాబాద్‌లో ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ ముఖ్య నేత, జేఏసీ చైర్మెన్ కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు ఉపేందర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో తమ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించామని అన్నారు. నిజాంషుగర్స్ లే ఆఫ్ అయినప్పటి నుండి నేటి వరకు కార్మికులకు వేతనాలు మంజూరికాక ఇబ్బందులు పడుతున్నామని, అలాగే ఫ్యాక్టరీ పునరుద్దరణ కాకపోవడంతో ఉపాధిలేక కుటుంబాలు గడవడం కష్టంగా మారిందన్నారు. కావున కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.



కోదండరామ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మికులు

కాలువ పూడిక పనులు ప్రారంభం



పూడిక పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని కొత్త చెరువు నుంచి పాతచెరువు అలుగు కాలువలో పిచ్చి మొక్కలను, పూడిక పనులను శుక్రవారం ప్రారంభించారు. రూ.8లక్షల 85 వేల నిధులతో పనులు ప్రారంభించినట్లు ఇరిగేషన్ ఈఈ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎం.పి.పి గాదారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ బీరయ్య, అల్తాఫ్ చైర్మెన్ కమాలకర్‌రావు, మద్దెల బాగయ్య, జగ్గ బాల్‌రాజు, ఆస రాజు పాల్గొన్నారు.

యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామంలో యువతకు తెలంగాణ క్రీడా సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్ యువతకు టీషర్టు, క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్, నెట్, తదితర క్రీడా సామాగ్రిని అందజేశారు. అనంతరం వారు క్రీడాకారులతో వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. యువత చదువుతో పాటు క్రీడల పరంగా, సామాజిక పరంగా సేవా దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. వారికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కారోబార్ రాజు, పలువురు యువకులు పాల్గొన్నారు.

కురుమ యువ చైతన్య సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేటలో శుక్రవారం కురుమ యువ చైతన్య సమితి నూతన క్యాలెండర్‌ను వ్యవస్థాపక సభ్యులు చెలిమేటి గంగాధర్ గ్రామ చైతన్య సమితితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బైకరి సంతోష్, ఉపాధ్యక్షులు రాజేందర్, సభ్యులు బాలమల్లు, రాజు, శ్రీనివాస్, సుదర్శన్, రాజలింగం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స.హ.చట్టం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం స.హ.చట్టం క్యాలెండర్లను ఆవిష్కరించినట్టు స.హ.చట్టం రాష్ట్ర జోనల్ ప్రధాన కార్యదర్శి లెగ్గల రాజు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఎస్ఐ ప్రభాకర్, రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో, ఎంపీడీవోల చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభాకర్, ఎస్ఎంసి చైర్మన్ ప్రభూరాజు, చాకలి ఆశయ్య, రావుల రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
4
శనివారం | జనవరి 20, 2024 | www.navatelangana.com

బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కు ఘనసన్మానం

నవతెలంగాణ-ధర్పల్లి

బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడు కులాచారి దినేష్‌కు మండల కార్యకర్తలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల అధిష్టానం జిల్లా అధ్యక్షుని మార్పులో తీసుకున్న నిర్ణయంలోభాగంగా నూతన అధ్యక్షులుగా రూరల్ నియోజకవర్గానికి చెందిన బీసి నాయకుడైన రూరల్ ఇంచార్జ్‌కు అవకాశం కల్పించారు. అధ్యక్షుని హెూదాలో మొట్టమొదటి సారి ధర్పల్లి మండలకేంద్రానికి వచ్చిన సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రూరల్ నియోజక వర్గ ప్రజల ఆదరాభిమానాల వల్లే తాను ఈస్థాయికి వచ్చానన్నారు. పార్టీ కొరకు పనులు చేసిన వారికి పదవులు వస్తాయని, ఎవ్వరు నిరుస్సాహపడొద్దని తెలిపారు. టపాసులు కాల్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి,పాల్తి గంగాదాస్ గుప్తా, చిలుక మహేష్, కర్క గంగారెడ్డి, రాజేందర్ గౌడ్, జగ్గ మహిపాల్, చెలిమెల నవీన్, రెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఖోఖో, కబడ్డీ, క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందుర్ జిల్లా ఆధ్వర్యంలో యువజనోత్సవ క్రీడాపోటీలు నిర్వహించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందుర్ జిల్లా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 19, 20,21న జరిగే యువజనోత్సవ క్రీడా పోటీల సందర్భంగా నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి రోజు డిగ్రీ కాలేజ్ .. క్రికెట్ టీమ్స్-7, కబడ్డీ టీమ్స్-6 ఖోఖో టీమ్స్-8, జూనియర్ కళాశాల టీమ్స్ క్రికెట్-8 టీమ్స్, కబడ్డీ-10టీమ్స్, ఖో ఖో టీమ్స్-10 పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త .. ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు రేంజర్ల నరేష్, జిల్లా వ్యవస్థ ప్రముఖ సురేందర్ రెడ్డి సార్ విచ్చేసి పోటీలను ప్రారంచారు. కార్యక్రమంలో ఇందూర్ జిల్లా కన్వీనర్ దామ సునీల్ , ఇందూర్ నగర కార్యదర్శి జగదీష్, బాలకృష్ణ, ఇంద్రసేన, గోపి, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్పీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

- అర్బన్ ఎమ్మెల్యేకు మెప్మ ఆర్పిల వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఆర్పీలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మెప్మా అర్పిల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రిసోర్స్ పర్సన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వర్ణలత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడు నెలలుగా తమకు వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మెప్మా పిడి రాజేందర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ.. 2007 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తాము మెప్మా అర్పిలుగా ప్రభుత్వాల తరపున, చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2018లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి 4వేల గౌరవ వేతనం అమలు చేసిందన్నారు. 2023 లో మరో మారు 756 జీవో ద్వారా మరో రెండు వేలు పెంచి ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. కానీ ఇప్పటివరకు తమ వేతనాలు పెంపు కాలేదని వాపోయారు. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంలో మెప్మా ఆర్పీలు ఎంతో కృషి చేస్తున్నారని, అనేక సర్వేలు చేసి, సమగ్రమైన సమాచారాన్ని ప్రభుత్వానికి అందిస్తున్నామని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం ఇచ్చేగౌరవ వేతనం తమకు సరిపోవటం లేదని, నూతన ప్రభుత్వం స్పందించి మెప్మా ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అర్పిలకు నెలకు 20 వేల వేతనం, డ్రెస్ కోడ్, 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి, కోశాధికారి స్వప్న, ఆర్పీలు జమున, ప్రమీల, సుజాత, హరిత, రాజమణి తదితర ఆర్పీలు పాల్గొన్నారు.

బలవంతంగా బిక్షటన, వెట్టి చాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆపరేషన్ స్మైల్ -ఎక్స్‌లో భాగంగా ఆపరేషన్ స్మైల్ టీం సభ్యులు ఇందల్‌వాయి మండల కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. జనవరి 01 నుండి 31 వరకు నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో గల నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో 18 ఏళ్ళ లోపు తప్పిపోయిన, వదిలి వేసిన బాలకార్మికులు ఉన్నట్లైతే అలాంటి వారి సమాచారం సేకరించి, రక్షించి వారి తల్లదండ్రులకు అప్పగిస్తామని అన్నారు. బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరి చేయించిన వారిపై తగిన క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఇంచార్జి ఎస్సై స్రవంతి తెలిపారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ ప్రభుదాస్, హెల్త్ డిపార్ట్ మెంట్ ఆఫీసర్ శంకర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బాబూ రావు, కానిస్టేబుల్స్ నాగరాజ్, హరిత రాణి పాల్గొన్నారు. ఇందల్ వాయి స్టేషన్లో విజయ్ సింగ్ కొడుకును పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించారు. హెూటల్లో పనిచేయడానికి వీల్లేదని ఎస్ఐ స్రవంతి పేర్కొన్నారు. ఇలాగే ఉంటే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



పార్టీ కండువావేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన ముస్లిం సోదరులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలకేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి తిర్మన్ పల్లి ఎంపిటిసి చింతల కిషన్ అధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో శుక్రవారం చేరారు. ఎమ్మెల్యే చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మోత్యారి నవీన్ గౌడ్, మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్, సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్ పాషా, డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి అనంద్, మోతిలాల్, ఎల్ ఐ సి గంగాధర్, జమీల్ పాషా, బోర్ వెల్ రాజేందర్ రెడ్డి,జంగిలి లక్ష్మి, సద్దం, ఫయజ్, సలీం, జునేద్, ప్రవీణ్ గౌడ్ తోపాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెన్యువల్ చేయించుకుంటే తిరిగి రుణాలు



అవగాహన కల్పిస్తున్న మేనేజర్ నవీన్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేయించుకోవడం ద్వారా తిరిగి రుణాలను పొందవచ్చు అన్నారు. బ్యాంకు ద్వారా రైతులకు అందించే ఇతరత్రా రుణాల గురించి, బ్యాంకు ద్వారా అందించే సేవలు, ఇన్సూరెన్స్ ల గురించి మ్యాజిక్ షో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సక్కారం, మ్యాజిక్ షో ప్రతిప్, రైతులు పాల్గొన్నారు.

పసుపుకు క్వింటాలు 15వేలు, ఎర్రజొన్నలకు 4500

మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

పసుపు క్వింటాలుకు 15వేల రూపాయల చొప్పున, ఎర్రజొన్న క్వింటాలుకు రూ.4500 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఏఐపికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్.డిమాండ్. చేశారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ పార్టీ కార్యాలయం కామ్రేడ్ కుమార్ నారాయణ భవన్‌లో శుక్రవారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభాకర్‌తో పాటు రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవరాం మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమంలో సాగునీరు, వ్యవసాయ రంగానికి ప్రధాన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకపోవడంతో రైతు ఆత్మహత్యలు పెరిగాయని గుర్తు చేస్తూ, సర్వరోగ నివారణిగా రైతుబంధువుని ప్రచారం చేశారు. రైతుల్ని ప్రకృతి నష్టాల్లో సైతం పట్టించుకోక పోవడం మూలంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి రైతులు సరైన గుణపాఠం చెప్పారని, దీన్ని నూతన ప్రభుత్వాము హెచ్చరికగా తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలోనూ, వరంగల్ డిక్లరేషన్లోను తెలంగాణ రైతులు పండించిన అన్ని రకాల పంటలను

ఏఐపికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్.డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

కొనుగోలు చేస్తామని, పంటలకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని వాగ్దానం చేశారని,. పసుపు క్వింటాలకు 12వేలు ఇస్తామని ప్రకటించారని అన్నారు. ఎర్రజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, 3500 ధర చెల్లిస్తుందని ప్రణాళిక హామీలో పేర్కొన్నారని గుర్తు చేశారు. నేడు మార్కెట్‌కు పసుపు రావడం ప్రారంభమైందని కేవలం 10వేల నుంచి 11వేల ధర ప్రారంభంలో ఉందని ఈ ధర నిలకడగా ఉంటుందని విశ్వాసం రైతులకు కూడా లేదని అన్నారు. పదిహేను వేల రూపాయలు చొప్పున ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతులను ఆదుకొని తమ హామీ నిలబెట్టుకోవాలని తెలిపారు. రైతుబంధు సంవత్సరానికి 15వేలు ఇస్తానన్న వాగ్దానానికి మొదట్లోనే వెనకడుగు వేస్తుందని గుర్తు చేస్తూ వాగ్దానం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి, ఇబ్బందుల గురిచేశారని ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ పాత ప్రభుత్వాన్ని విమర్శించారన్నారు. ఆర్మూర్ డివిజన్లో మహిళలతో పాటు అనేకమంది రైతులపై అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందుల గురిచేశారని, వాటిని రద్దు చేస్తానన్న వాగ్దానం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కమిషన్లో రాష్ట్రస్థాయిలో రాష్ట్ర రైతు సంఘాల ప్రతినిధులను, వ్యవసాయ నిపుణులను, వ్యవసాయ మార్కెట్ అధికారులను, వ్యాపారులను, సభ్యులుగా చేర్చాలన్నారు. జిల్లా స్థాయిలో సైతం కమిషన్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ధరల నిలకడను... వ్యవసాయ మార్కెట్లో వ్యాపారుల మోసాలను అరికట్టాలని డిమాండ్ చేశారు... జిల్లాలో గల ఎన్ఎస్ఎఫ్ ఎన్సీఎస్ఎఫ్ ఫ్యాక్టరీలతో పాటు మెట్పల్లి, మెదక్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని డిమాండ్ చేశారు.. సమావేశంలో జిల్లా అధ్యక్షులు సారా సురేష్, డివిజన్ నాయకులు యు.రాజన్న, ఆకుల గంగారం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- ఆన్‌లైన్‌లో పంటల వివరాలను నమోదు చేయాలి
- ఎంఏఓ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో శుక్రవారం పంటల నమోదు, వరి పంటను మండల వ్యవసాయ శాఖ అధికారి మహేందర్ రెడ్డి పరిశీలించారు . ఈ సందర్భంగా వరి పంటకు తగిన సస్యరక్షణ చర్యలను చేపట్టాలని ఎంఏఓ రైతులను కోరారు. యాసంగి వరి నాట్లు పూర్తికానున్న నేపథ్యంలో రైతుల సహకారంతో ఏఈఓలు ఆన్‌లైన్‌లో పంటల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. వరి నాటిన 15 నుంచి 25 రోజుల మధ్యలో మోగి పురుగు నివారణకు క్లోరాంత్ర నీలిప్రోలు గుళికలు 4 కిలోలు / ఎకరానికి లేదా ఇమామెక్టిన్ బెంజయిట్ ప్లస్ కార్టాప్ హైడ్రా క్లోరైడ్ గుళికలు 3కిలోలు /ఎకరానికి లేదా తయోమితాక్సిమ్ ప్లస్ క్లోరాంత్ర నిలిప్రోలు గుళికలు ఎకరానికి రెండున్నర కిలోలు ఏదేని ఒకదానిని చల్లుకోవాలనీ అన్నారు. యాసంగి వరిలో ప్రధానంగా జింకు లోపం ఏర్పడుతుందని తెలిపారు. జింక్ లోపం గమనించిన వెంటనే రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ లీటర్ నీటికి లేదా సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని పిచికారి చేసుకోవాలనీ అన్నారు. అధిక మోతాదులో యూరియా వాడడం వల్ల యాసంగి వరి పంటలో అగ్గి తెగులు దోమపోటు వచ్చే ఆస్కారం ఉంటుందని తెలిపారు. అవసరం మేరకు మాత్రమే యూరియా వేసుకోవాలనీ సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ నిహారిక, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఏవో రవీందర్‌రెడ్డి

మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంపీటీసీ, సర్పంచ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలోని ముదిరాజ్ కాలనీలో గల 9వ వార్డులో మురికి కాలువల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.2 లక్షల ఎంపీటీసీ నిధులతో ఈ మురికి కాలువల నిర్మాణాన్ని చేపట్టారు. ఆ పనులను ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి, సర్పంచ్ సక్కారం అశోక్ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. కాలనీలో రూ.2 లక్షలతో మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపిటిసి సభ్యురాలు తోట జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విక్రమ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు పోషన్న, సాగర్, నాయకులు బి.మహేష్, తోట అప్పయ్య, సక్కారం నారాయణ, నెల్ల రమేష్, రాజు, కాలనీ వాసులు గంగారాం, రమేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - మాక్లూర్

మండల కేంద్రంలో నూతన గ్రామ అభివృద్ధి కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కమ్మరి నరేందర్, ఉపాధ్యక్షులుగా ఉరేడి నరేష్, క్యాషియర్‌గా రేచర్ల ప్రసాద్, కార్యదర్శిగా మల్లేష్ గౌడ్, సలహాదారులుగా జాఫర్, రంగయ్య, ముతన్న, సభ్యులుగా నరేష్, అనిల్, లక్ష్మినారాయణ, పవన్కళ్యాణ్, రాజారాం, నగేష్, బబాన్న, పట్నం సాయిలు, రమేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ కుమార్, ఎంపిటిసి వెంకటేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ రమణ రావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల లక్ష్యం ఉన్నతంగా ఉండాలి

నవతెలంగాణ-సిరికొండ

విద్యార్థుల లక్ష్యం ఉన్నతంగా ఉండాలని, ఉత్తమ ఆలోచనలకు సృజనాత్మకత తోడైతే విజయం సాధించడం సులభం అవుతుందని సిరికొండ మండల వ్యవసాయధికారి జాడి వెంకటేష్ అన్నారు. ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ 2023లో సిరికొండ మండల టాపర్స్ నిలిచిన విద్యార్థులకు సత్యశోధక్ పాఠశాలలో శుక్రవారం సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రావుట్ల చిన్న నర్సయ్య నగదు ఉత్తమ విద్యార్థుల పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఎస్-ఎస్ఈఎస్ ఛైర్మన్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయధికారి జాడి వెంకటేష్, గౌరవ అతిథిగా మండల వైద్యాధికారి డాక్టర్ చిట్యాల అరవింద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయధికారి వెంకటేష్ మాట్లాడుతూ.. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని, పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉన్నత విద్యకు పునాదిలాంటిదని అన్నారు. ఈ సమయంలో విద్యార్థులు చదువుపైన శ్రద్ధ వహించి గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యపైన అవగాహనను పెంచుకొని ఇష్టమైన సబ్జెక్టుకు ప్రాధాన్యమివ్వాలని, ఐఐటి మెడిసిన్లలో ర్యాంకులు సాధించేలా పట్టుదలతో చదవాలన్నారు. గౌరవ అతిథి డాక్టర్ చిట్యాల అరవింద్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆలోచన శక్తిని పెంపొందించుకోవాలని, చదువుతో సమాజంలో మంచి కీర్తి ప్రతిష్టలు పొందవచ్చని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో అంతర్లీనంగా ప్రతిభ దాగి ఉంటుందని, దానిని మెరుగుపరుచుకొని ముందుకు వెళ్తే ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చన్నారు. గత సంవత్సరం పదవ తరగతి (2022-23)లో 9.8 జీ.పి.ఎ. సాధించి సిరికొండ మండల టాపర్లుగా నిలిచిన బి. సిద్ధార్థ (సత్యశోధక్ పాఠశాల) ఎ. రిష్మిత (టీఎస్ఎంఎస్ సిరికొండ), కె. స్ఫూర్తి, వి. కీర్తన (ఎంజేపీఆర్ఎస్) చిమన్ పల్లి) ఇంటర్మీడియట్లో 969/1000 (ఎంపీసీ) సిరికొండ మండల్ టాపర్‌గా నిలిచిన యస్. శ్రీలత (టీఎస్ఎంఎస్-సిరికొండ)లకు ఈ సందర్భంగా రావుట్ల చిన్న నర్సయ్య స్మారక నగదు పురస్కారం(ఒక్కొక్కరికి రూ.2500), ప్రత్యేక జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో స్కౌట్స్, గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు యం. బాలయ్య వ్యవసాయ విస్తరణాధికారి ఎ.శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

సేవాలాల్ జయంతిరోజు సెలవు ప్రకటించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించాలి అని తెలంగాణ రచయిత ల వేదిక జిల్లా అధ్యక్షులు ప్రేమ్ లాల్ కోరారు. శుక్రవారం సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి రోజు ప్రభుత్వ సెలవు లేకపోవడంతో బంజారా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇకనైనా ఫిబ్రవరి 15 న సెలవు ప్రకటించాలని కోరారు. సమావేశంలో బాబురావు, ప్రశాంత్ పాల్గొన్నారు.

వాడి సర్పంచ్, పాలక వర్గ సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని వాడి సర్పంచ్ రొండ్ల భాగవ్వ, కొంతమంది పాలకవర్గ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ వీడి గురువారం రాత్రి రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి నివాసంలో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం కుటుంబ పాలన సాగించి రాష్ట్ర ప్రజల వేలకోట్ల ఆస్తులకు కొల్లగొట్టారని అన్నారు. అన్ని వర్గాలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో అందరం కలిసికట్టుగా పార్టీకోసం పనులు చేసి మన నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. చేరినవారిలో సర్పంచుతోపాటు బిఆర్ఎస్ గ్రామ శాఖా అధ్యక్షుడు గంగామోహన్, రైతు సమన్వయ సమితి సభ్యుడు కటం నర్సయ్య, చేగంటి భూమయ్య, ముదిరాజ్ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, రొండ్ల మధు, రొండ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు రొండ్ల గంగారెడ్డి, సుంకరి నర్సయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్,వాడి ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి,హొన్నజీపేట్ సర్పంచ్ భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

తలారి సత్యం, చేపూర్ రవిని హత్యచేసిన వారిని అరెస్ట్ చేయాలి

- దళిత ప్రజాసంఘాల జేపీసీ కన్వీనర్ సావెల్ గంగాధర్

నవతెలంగాణ-ఆర్మూర్

తలారి సత్యం చేపూర్ రవిల 8వ వర్ధంతిని విజయవంతం చేయాలని రాజకీయ పార్టీల దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ సావెల్ గంగాధర్ అన్నారు. రాజకీయ పార్టీల దళిత ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలారి సత్యం చెపూర్ రవిలను అంతమొందించిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ని అరెస్టు చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ సావెల్ గంగాధర్ జేఏసీ నాయకులు దేగాం యాదాగౌడ్ బి.దేవారాం మాట్లాడుతూ 2016లో మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకు తలారి సత్యంపై అనేక అక్రమ కేసులు పెట్టి అణిచివేతకు నిర్బంధాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడడం జరిగిందని అన్నారు. తలారి సత్యం బెదురుతలేడని చివరికి అంబేద్కర్ చౌరస్తాలో నిన్ను అంతం చేస్తానని అన్న మాటని మాజీ ఎమ్మెల్యే నిజం చేశారని వారన్నారు. తలారి సత్యంతో పాటు చేపూరు రవి కూడా బైక్ మీద ప్రయాణం చేస్తున్న సందర్భంలో ఇద్దరినీ టిప్పర్‌తో గుద్దించి అంబేద్కర్ సాక్షిగా హత్య చేయడం జరిగిందని తెలిపారు. జీవన్ రెడ్డి అడుగులకు మడుగులొచ్చిన అప్పటి డిఎస్పి ఆకుల రామ్ రెడ్డి సిఐ రవికుమార్ సత్యంను ఇబ్బం దులకు, బెదిరిం పులకు, అణిచి వేతలకు గురిచేసి అక్రమ కేసులతో భయ పెట్టా లని చూశా రని వారు అన్నారు. సత్యం మా నవ హక్కుల కమిషన్, ఎస్సీ కమిషన్, రాష్ట్ర గవర్నర్, డిజిపిలకు ప్రాణ రక్షణ కోరుతూ విన్నవించినా ఏ అధికారి కూడా పట్టించుకోలేదని అన్నారు తలారి సత్యం చేపూర్ రవిలా జంట మరణాలు యాదృచ్ఛికంగా జరగలేదని, ప్రణాళిక ప్రకారంగా జరిగిన జరిపిన జీవన్ రెడ్డి చేసిన హత్య అని దీనికి సూత్రధారి మాజీ ఎమ్మెల్యే అని, ఈ ఘటనలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సంస్థలు ఏవి కూడా విచారణ చేయించలేదని వారు అన్నారు. ఆయన్ను అరెస్టు చేయాలని, సిబిఐ విచారణ జరిపించాలని పలు దఫాలుగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. తలారి సత్యం చేసిన ఆరోపణలో జీవన్ రెడ్డిపై చేసిన ఆరోపణలపై నిజాలను నిగ్గు తేల్చి ప్రజల ఎదుట ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆదివారం పట్టణంలోని తాజ్ ఫంక్షన్ హాల్‌లో తలారి సత్యం చేపూరు రవిల వర్ధంతి సభను విజయవంతం చేయాలని ,మేధావులను ప్రజాసాంఘిక వాదులను ప్రజలను పార్టీల కచ్చితంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్, దాసరి నరసయ్య, డి గోపి, కే రమేష్, తలారి సత్యం తండ్రి గంగాధర్, ప్రజా పంథా పార్టీ నాయకులు రాజన్న, నరేందర్ ,నిఖిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సావెల్ గంగాధర్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కలిసిన కిసాన్ కేత్ అధ్యక్షులు

నవతెలంగాణ-వర్ని

వర్ని మండల కాంగ్రెస్ నాయకులు, కిసాన్ కేత్ అధ్యక్షులు శనిగరం కిషన్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకగ్రీవంగా ఎమ్మెల్సీ పదవీ పొందిన మహేష్ కుమార్ గౌడ్‌ను, వెంకట్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్సీ అభ్యర్థితో నాయకులు

సజావుగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కోటగిరి

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం వైస్ ఎంపీపీ బాల్ ధాకరే ఆధ్వర్యంలో నిర్వహించారు. కోటగిరి, పోతంగల్ మండలంలోని గ్రామాలు సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు. వివిధ శాఖల వారీగా అధికారులు వారి నివేదికలను అందజేశారు. చివరిగా పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన వికలాంగునికి బీసీ సంక్షేమ శాఖ ద్వారా రూ.50వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మనోహర్‌రెడ్డి, కోటగిరి తహసీల్దార్ ప్రభాకర్, పోతంగల్ తహసీల్దార్ రమేష్ పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

- జవాబుదారీతనం అవసరం
- జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు

నవతెలంగాణ-బిచ్కుంద

అధికారులు తమ విధుల పట్ల నిబద్ధతతో ఉండి ప్రజాప్రతినిధులను కలుపుకొని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి నిస్వార్థంగా పని చేయాలని తమ శాఖల పరిధిలో అధికారులు పనుల పట్ల జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అశోక్ పటేల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. శాఖల వారీగా సమీక్ష నిర్వహించగా కొందరి రైతుల భూములు ధరణిలో లేవని రైతులు పండించిన పంటలు అమ్ముకోలేకపోతున్నారని ప్రజా ప్రతినిధులు సభాదృష్టికి తీసుకురాగా.. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్య ఇలాగే ఉందని వ్యవసాయ అధికారి తెలుపగా మండలంలో ధరణిలో నమోదు కాని భూముల వివరాలు పూర్తిగా నివేదిక తయారుచేసి సమర్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గత సంవత్సరం నుంచి మెటీరియల్ రాకపోవడంతో తక్కడపల్లి, బిచ్కుంద మండల కేంద్రంలో విద్యుత్ పనులు నిలిచిపోయాయని విద్యుత్ అధికారులు తెలుపగా రైతులకు ఇబ్బంది కలగకుండా నిర్దిష్టమైన సమయంలో రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు అందజేయాలని ఆదేశించారు. బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు లేక ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగితే తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సర్పంచ్‌లు సభా దృష్టికి తీసుకురాగా ట్రోమాకేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో గత సంవత్సరం క్రితం ప్రారంభోత్సవం చేసిన సెంటర్ లైటింగ్, డబుల్‌రోడ్డు పనులను కాంట్రాక్టర్ మొదలుపెట్టకపోవడంతో వెంటనే రీకాల్ చేసి కొత్త టెండర్ వేసే విధంగా ప్రపోజల్ పంపాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. హస్గుల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీటీసీ నారాయణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు.

గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలసిన బెల్ట్ షాపుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా గ్రామాల్లో బెల్ట్ షాపులను వెంటనే తొలగించి బెల్ట్‌షాపులు నడవకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఎక్సైజ్ సీఐ సత్యనారాయణను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్పంచ్‌ల సేవలు మరువలేనిదని కరోనా సమయంలో గ్రామాల్లో కరోనా నివారణకు సర్పంచ్‌లు తీసుకున్న చర్యలు ముఖ్య పాత్ర పోషించాయన్నారు. సర్పంచులు గత ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన పనులకు బిల్లులు రాక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సర్పంచులు గ్రామాల్లోని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలి అన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి కలిసికట్టుగా అభివృద్ధికి తోడ్పడుదామని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్, తహసీల్దార్ సురేష్, ఏఎంసీ చైర్మన్ నాగనాథ్ పటేల్, రైతు సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరి బాలాజీ, కోఆప్షన్ సభ్యులు జావిద్ సిద్ధికి, సర్పంచులు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నూతన ఓటర్ కార్డులను ముద్రించి పంపిణీ చేయాలి

- తెలంగాణ ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-కామారెడ్డి

నూతన ఓటర్ కార్డులను ముద్రించి పంపిణీ చేయాలని తెలంగాణ ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్ అన్నారు. సెకండ్ సమ్మరీ రివిజన్లో భాగంగా తెలంగాణ ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్ వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ నమోదుకై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, నూతన ఓటర్ కార్డులను ముద్రించి పంపిణీ చేయాలని సూచించారు. అంతేకాకుండా జనవరి 20, 21 తేదీలలో ఓటరు నమోదు, ఓటరు జాబితాలోని తప్పుల సవరణకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహించబడుతున్నాయని , దీనికి సంబంధించి బిఎల్ఓ నుండి ప్రతి ఒక్క అధికారి అందుబాటులో ఉండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జనవరి 20, 21 తేదీలలో నిర్వహించబడే స్పెషల్ క్యాంపెయిన్ డే లో ప్రతి బిఎల్ఓ పోలింగ్ బూత్‌లలో ఫారం 6,7,8లతో అందుబాటులో ఉండాలని ఆదేశించామన్నారు. వివిధ రాజకీయ పార్టీలతో సమావేశమై బూతు స్థాయిలో ఏజెంట్లను నియమించి అర్హులైన ఓటర్లను నమోదుతో పాటు మార్పులు, చేర్పులు, తొలగింపులు చూడాలని కోరామని అన్నారు. అలాగే ఏ ప్రముఖుల పేర్లు జాబితా నుండి తొలగిపోకుండా చూడాలని తెలిపామన్నారు. అంతేకాకుండా ఇఆర్ఓలు, ఏఇఆర్ఓలు క్షేత్రస్థాయిలో పోలింగ్ బూతులు సందర్శించాలని దరఖాస్తులలో ఏవైనా తప్పులు దొర్లితే వెంటనే సరిచూడాలని ఆదేశించామన్నారు. ప్రతి పోలింగ్ బూతులో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బిఎల్ఓలు అందుబాటులో ఉండి కొత్త ఓటర్ నమోదు ఓటరు జాబితాలో తప్పుల సవరణ కోసం వచ్చే దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశాలిచ్చినట్టు వికాస్ రాజ్ కు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మను చౌదరి, ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో సీటు సాధించిన నాగిరెడ్డిపేట్ యువకుడు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఇండియాలో ప్రఖ్యాతిగాంచి ప్రపంచంలోనే 29 స్థానంలో ఉన్న ఇండియన్స్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి కుమారుడు కిషన్‌రెడ్డి ఎంబీఏలో సీటు సాధించాడు. ఇండియాలోనే ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీలో సీటు సాధించడంపై పలువురు రాజకీయ నాయకులు కిషన్‌రెడ్డిని శుక్రవారం అభినందించారు.

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-దోమకొండ

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ మురళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఆధార్ కార్డ్ నెంబర్, బ్యాంకు ఖాతా నెంబర్ ఇతర వివరాలు అడిగితే తమ వ్యక్తి గత వివరాలు చెప్పవద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు సుబ్రహ్మణ్యంచారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారం పోయిందని..

కేటీఆర్ పిచ్చికూతలు మానుకో

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అధికారాన్ని కోల్పోయామని మతిస్థిమితం పోయి పిచ్చికూతలు మాట్లాడటం మానుకోవాలని శుక్రవారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచులను పట్టించుకోకపోవడంతో, ఆత్మహత్య చేసుకున్న ఘటనలు మరిచిపోయావా, సర్పంచులకు నిధులు మంజూరు చేయాలని రెచ్చగొట్టే మాటలను మానుకోవాలని సూచించారు. అధికారంలోకి వచ్చి 45 రోజులవుతున్నా ఉద్యోగులకు సరైన సమయానికి వేతనాలు చెల్లిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు. అధికారం పోగానే, మతిస్థిమితం పోయి మాట్లాడితే, పిచ్చి ఆసుపత్రిలో చేర్చవలసి ఉంటుందని సూచించారు. ఇకనైనా దొరల అహంకారాన్ని వదిలి, ప్రజల కోసం, అభివృద్ధి కోసం సహకరించాలని డిమాండ్ చేశారు.

అసమ్మతి వాయిదా

నవతెలంగాణ-మాక్లూర్

గత కొన్ని రోజులుగా మాక్లూర్ మండలంలో అసమ్మతులపై చర్చలు జరుగుతున్నాయి. ఉన్నతాధికారుల నుంచి ఈ నెల 17న ప్రాథమిక సహకార సంఘం ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. మండల అధ్యక్షులు(ఎంపిపి) ప్రభాకర్‌పై ఎంపిటిసిలు వెంకటేశ్వర్ రావు, గోవూరి ఒడ్డెన్న అసమ్మతి ప్రకటించారు. ఎంపిపిపై ఎన్నికలను అధికారులకు శుక్రవారం నిర్వహించాల్సి ఉండగా ఎంపిపి ప్రభాకర్ కోర్టు నుంచి స్టే తీసుక రావడంతో ఎన్నికలు నిలిచిపోయాయి. దీంతో మండలంలో అటు సొసైటీ చైర్మన్, ఇటు ఎంపిపి ఎన్నికలపై అంతటా చర్చలు జరుగుతున్నాయి. ఎంపిపి, చైర్మన్ ఎవరు అవుతారోనని ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు

అమీర్‌నగర్ పాఠశాలలో 9వ తరగతికి అనుమతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్ పల్లి మండలంలోని అమీర్ నగర్ పాఠశాలలో 9వ తరగతిని అప్ గ్రేడ్ చేస్తూ పాఠశాల విద్యా కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి గత ప్రభుత్వ హయాంలో తొమ్మిదవ తరగతికి అనుమతి లభించక అయోమయంలో తొమ్మిదవ తరగతి క్లాసులు కొనసాగిస్తున్నారు. ఆందోళనలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, అమీర్ నగర్ గ్రామాభివృద్ధి కమిటీ ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దృష్టికితసుకువచ్చారు. ఆయన రాష్ట్ర ప్రాథమిక పాఠశాల విద్యా కమిషనర్ తో మాట్లాడి అప్ గ్రేడేషన్ కు కావాల్సిన అనుమతులను ఇప్పించారు. ఈ మేరకు అమీర్ నగర్ పాఠశాలలో 9వ తరగతి అనుమతిస్తూ పాఠశాల విద్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలలో 9వ తరగతి కొనసాగేందుకు అనుమతి విషయంలో కృషి చేసిన సునీల్ కుమార్ కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నవీపేట్

నవీపేట్, కమలాపూర్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం కొన్ని గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుహాసిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవీపేట్ సబ్‌స్టేషన్ పరిధిలో గల అభంగపట్నం, అబ్బాపూర్, నవీపేట్, దర్యాపూర్ తాండ, స్టేషన్ ఏరియా, పోతంగల్, శివతాండ, హనుమాన్ ఫారం, శ్రీరామ తాండ, కమలాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో గల కమలాపూర్, మహంతం, రెడ్డి ఫారం, మోకాన్‌పల్లి గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రామాల అభివృద్ధిపై కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-రెంజల్

మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల అభివృద్ధి యాక్షన్ ప్లాన్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్ ఉద్దీన్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతి గ్రామంలోని గ్రామ అభివృద్ధిపై యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని వారు సూచించారు. పంచాయతీకి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శులు రాజేంద్రరావు, శ్రీకాంత్, మహబూబ్ అలీ, సిహెచ్ సాయి, నవీన్, సుమన్, రాజు, శివ కృష్ణ, రోజా, రాణి, గిరి, అమ్రిన్, రజిత తదితరులు పాల్గొన్నారు.



మెప్మా ఆర్పీల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-బోధన్

మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాలకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ, వారికి రుణాలు మంజూరు చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మెప్మా ఆర్పీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేయాలని కోరుతూ శుక్రవారం మెప్మా ఆర్పీలు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న 4 నెలల 4000 చొప్పున వేతనం బకాయిలు, అలాగే అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలకు చెందిన 6వేల చొప్పున ఉన్న గౌరవ వేతనం తక్షణమే మంజూరు చేయాలని కోరారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కావున తమకు రూ.20వేల చొప్పున గౌరవ వేతనం పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతినెలా ఆర్పీలకు గౌరవ వేతనం ఇప్పించాలని, డ్రెస్‌కోడ్ అమలు చేయాలని, 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని జాబ్‌చార్ట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సునీత, ఉపాధ్యక్షురాలు రేఖ, కోశాధికారి కౌసల్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మెప్మా ఆర్పీలు

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దండి..

ఉపాధ్యాయులు తమ విధి నిర్వహణను సక్రమంగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పిఆర్టియు ఉపాధ్యాయ సంఘానికి చెందిన డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలకు ఉన్నత స్థాయిలో నిలపాలని సూచించారు. జనం ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన లేక ప్రైవేటులో తమ పిల్లలను చదివిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, అలా కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వారికి అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా నాయకులు ఇల్తెపు శంకర్, బోధన్ మండల నాయకులు ధనరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తపాల శాఖ అందిస్తున్న పథకాలపై
ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా సీనియర్ సూపరింటెండెంట్ పోస్టల్ ఆఫీసర్ జనార్దన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిరుపేదల సౌకర్యార్థం అందిస్తున్న పథకాలపై గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు పోస్టల్ సిబ్బంది అవగాహన కల్పించాలని జిల్లా సీనియర్ సూపరింటెండెంట్ పోస్టల్ ఆఫీసర్ కె.జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ సబ్ పోస్ట్ ఆఫీస్‌లో పోస్టల్ శాఖ సిబ్బందికి తపాలా ద్వారా అందిస్తున్న పథకాల అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలు తపాల శాఖ అమలు చేస్తున్న పొదుపు పథకాలు, సీనియర్ సిటిజన్స్ స్కీం, సుకన్య సమృద్ధి యోజన పథకం, ఎన్.ఎస్.సీ., కె.వి.పి., ఆర్.డీ., ఎస్.బీ., మంత్లీ ఇన్కమ్ స్కీమ్, ప్రమాద బీమా పథకాలు లాంటి వాటిపై అవగాహన కల్పించి ఆ పథకాలలో వారు చేరేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బోధన్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ వేణు, ఎస్.పి.ఎం.ఆయాజ్, లక్ష్మణ్, నందులాల్, శ్రీకాంత్, సునీల్, మెయిల్ ఓవర్సీస్ సూర్యకాంత్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోస్టల్ ఆఫీసర్ జనార్దన్‌రెడ్డి

14 కేంద్రాలలో జవహర్ నవోదయ పరీక్షలు

నవతెలంగాణ-కామారెడ్డి

జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 20న జిల్లాలోని 14 కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా సమయానికి ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. తమ వెంట హాల్‌టికెట్, బాల్ పాయింట్ పెన్, పరీక్ష ప్యాడ్‌తో హాల్ టికెట్‌లో సూచించిన నిబంధనల ప్రకారం పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని పేర్కొన్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పరీక్ష హాలులోకి అనుమతించబడవని స్పష్టం చేశారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రవాణాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రహదారి భద్రత.. జీవన రక్ష పోస్టర్లను అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, అదనపు ఎస్పీ నారాయణరెడ్డి, ఆర్.టి.ఓ. వాణీ, ఆర్.డి.ఓ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైనదని, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగితే అమూల్యమైన జీవితాలు కోల్పోవాల్సి వస్తుందని, మన వెనుక కుటుంబ ఉందనే బాధ్యతతో మెలగాలని అన్నారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ నిదానంగా వెళ్లాలని, కారులో అయితే సీటు బెల్టు, ద్విచక్ర వాహనాలలో అయితే హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వావాహనాలు నడుపరాదని, ఆటోలలో మితిమీరిన ప్రయాణీకులను ఎక్కించుకోరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మూగజీవాలు, జంతువులను హింసించరాదు, వాటి పట్ల దయ, కరుణ చూపాలి

మూగజీవాలు, జంతువులను హింసించరాదని, వాటి పట్ల దయ, కరుణ చూపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జంతు హింస నివారణ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమ్మీద మానవులతో పాటు జీవనం చేస్తున్న జంతువులు కాలక్రమేణా అంతరించిపోతున్నాయని, వాటిని కాపాడేందుకు ప్రభుత్వం చట్టాలు చేసిందని అన్నారు. ఆ చట్టాలను కఠినంగా అమలు చేయవలసిన భాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. మునిసిపాలిటీలలో వీధి కుక్కల బెడద నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కుక్కలు కరుస్తాయనే భయంతో పిల్లలు వాటిపై రాళ్లతో కొట్టడం వల్ల కరిచే ప్రమాదముందని, పశు వైద్యశాలలో వాక్సిన్ అందుబాటులో ఉంచాలని, కుక్కలకు రేబిస్ వాక్సిన్ వేయాలని అన్నారు. జంతువుల జనన నియంత్రణకు (అనిమల్ బర్త్ కంట్రోల్) కామారెడ్డి, బాన్సువాడ, ఎలారెడ్డి మునిసిపాలిటీలలో కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, అందులో భాగంగా కామారెడ్డి పెత్తనంలోని రామేశ్వరపల్లిలో పూర్తైన అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఫిబ్రవరి వాటికి ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, జిల్లా పశు సంవర్ధక అధికారి సింహ రావు తదితరులు పాల్గొన్నారు.